# <u>నగుమోము గలవాని</u>

**రచన:** శ్రీ త్యాగరాజ స్వామి | **రాగం:** మధ్యమావతి
**తాళం:** ఆది తాళం | **క్రియలు:** 8

**<u>పల్లవి:</u>** నగుమోము గలవాని నా మనోహరుని |
జగమేలు శూరుని జానకి వరుని ||

**<u>చరణం-1:</u>** దేవాది దేవుని దివ్య సుందరుని |
శ్రీ వాసుదేవుని సీతా రాఘవుని ||
|| నగుమోము ||

**<u>చరణం-2:</u>** సుజ్ఞాన నిధిని సోమ-సూర్య లోచనుని |
అజ్ఞాన తమమును అణచు భాస్కరుని ||
|| నగుమోము ||

**<u>చరణం-3:</u>** నిర్మలాకారుని నిఖిలాఘ హరుని |
ధర్మాది మోక్షంబు దయజేయు ఘనుని ||
|| నగుమోము ||

**<u>చరణం-4:</u>** బోధతో పలుమారు పూజించి నే నా- |
రాధింతు శ్రీ త్యాగరాజ సన్నుతుని ||
|| నగుమోము ||